



# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 9-05-2026   పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు ప్రభుత్వం సమ్మతి

గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు ప్రభుత్వం సమ్మతి

జగ్గారెడ్డి కోరిక మేరకు రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం

3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరు

**దశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ**

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారుల తో సెక్రటేరియట్ లో సమావేశమైన జగ్గారెడ్డి

గంగ కత్వ ఆధునీకరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి తో శంఖుస్థాపన



## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు మంత్రి వివేక్ వెంకటస్వామి చెక్కుల అందజేత**

**అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేరాలన్న మంత్రి**

పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మందమర్రి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మందమర్రి మండలం, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. **మందమర్రి, మే 8 (క్రైమ్ మిర్రర్)**



అకాల వర్షాల నేపథ్యంలో

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

రైతులు ఆందోళన చెందవద్దు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







# తలసేమియా పై పోరాటానికి యువత ముందుకు రావాలి

- మణికొండలో కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేరణాత్మక టుక్ రన్

## బంగారంపై దొంగల కన్ను.. అప్రమత్తంగా ఉండాలి

### బ్యాంకులు, గోల్డ్ షాపులు భద్రత పెంచుకోవాలి: ఏసీపీ కిరణ్‌కుమార్




**మందమర్రి, మే 8 (క్రైమ్ మిర్రర్):** ఇటీవల వరుస దొంగతనాల్లో దుండగులు ప్రధానంగా బంగారాన్నే లక్ష్యంగా చేసుకుంటున్న నేపథ్యంలో బంగారు ఆభరణాల వ్యాపారులు, గోల్డ్ లోన్ సంస్థల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ సూచించారు. అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.శుక్రవారం మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో బెల్లంపల్లి సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు, ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ షాపులు, లాడ్జిల యజమానులు, మేనేజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ బ్యాంకులు, గోల్డ్ లోన్ సంస్థలు, ఆభరణాల దుకాణాలు తమ భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. ఫైర్ సైరన్‌లను కూడా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తులను భద్రతా సిబ్బందిగా నియమిస్తే మరింత రక్షణ కల్పించవచ్చన్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులకు లాడ్జిల్లో గదులు కేటాయించే సమయంలో ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లను పూర్తిగా ధృవీకరించిన తర్వాతే గదులు ఇవ్వాలని సూచించారు. నేరాలు జరిగిన తర్వాత ఫిర్యాదు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలతో వాటిని నివారించడమే ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రాంతాన్ని నేరరహితంగా ఉంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మందమర్రి సీఐ పర్స రమేష్, ఎస్‌ఐలు, బ్యాంకు మేనేజర్లు, గోల్డ్ షాపుల యజమానులు, లాడ్జ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు ప్రభుత్వం సమ్మతి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశం లో చర్చించారు.

**ఆధునీకరణ పనులు ఇలా...**

గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తూములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

**సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన**

సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డి కి రానున్న నేపథ్యం లో గంగకత్వ పనులకు సైతం సీఎం తో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు త్వరత గతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశం లో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగ కత్వ పనులకు శంకుస్థాపన జరుగుతుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.

## తలసేమియా పై పోరాటానికి యువత ముందుకు రావాలి

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించు కుని నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండలో కృషి ఫౌండేషన్ చైర్పర్సన్ పట్లోళ్ల రూపా రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన టుక్ రన్ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని నింపింది. సమాజంలో తలసేమియా వ్యాధిపై అవగాహన పెంపొందించి, రక్తదానంపై యువతను ప్రేరేపించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. భారీ సంఖ్యలో వైద్యులు, యువత, మహిళలు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆరోగ్య సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ,తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి రక్తదానం ఒక కొత్త జీవితం ఇస్తుంది. యువత సమాజం కోసం ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకం అని అన్నారు.ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ,కృషి ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శం గా నిలుస్తున్నాయి. ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ధైర్యం నింపుతున్నారు అని అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు తలసేమియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువతలో సేవా స్ఫూర్తి పెంపొందించేలా నిర్వహించిన ఈ టుక్ రన్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది అన్ని తెలిపారు....

## పంటలు కొనకుండా పండుగలేల?

**కళ్ళాల్లోనే మొక్కజొన్న ధాన్యం కుప్పలు**

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఎస్ కె మీరా**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు కొనుగోలు నిబంధనలు వలన రైతులు ఆరిగోస పడుతున్నారు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఎస్ కె మీరా అన్నారు.కొనుగొలు కేంద్రాల్లో సమస్యలతో రైతులు తలడిల్లుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో రైతు వారోత్సవాలు పేరు తో సభలు నిర్వహించడం సిగ్గుచేటుగా ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం ఖమ్మం రామకృష్ణ భవన్ లో ఖమ్మం డివిజన్ రైతు సంఘం సమావేశం చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షన జరిగిన జరిగింది.

ఈ సందర్భంగా బొంతు రాంబాబు ఎస్ కె మీరా మాట్లాడుతూ ఒకవైపు రైతులు కోతలు పూర్తయి పండించిన ధాన్యం కళ్ళల్లో కుప్పలుగా ఉండగా రోజు కొక చోట అకాల వర్షం కురుస్తూ కంటికి కునుకు లేకుండా చేస్తుంటే రైతు కష్టాలు తీర్చాల్సిన ప్రభుత్వం వారోత్సవాలు పేరిట ఉత్సవాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వంలో జిల్లాకు చెందిన వారి ముగ్గురు మంత్రులుగా ఉండటం జిల్లా ప్రజలకు లాభమా? శాపమా? అర్థం కాని పరిస్థితి జిల్లా ప్రజలకు నెలకొందని ఆయన యద్దేవా చేశారు క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంటల కొనుగోళ్లలో సర్కార్ ఆలస్యం రైతులకు శాపంగా మారిందన్నారు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చోట కొనుగోళ్లు మొదలు పెట్టకపోవడం మొదలుపెట్టిన చోట కొర్రీలు కోతలతో జాప్యం చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 20 రోజుల నుంచి నెలరోజుల పాటు కల్లాల్లోనే రైతులు పడిగాపులు కాస్తున్నారని తామంతా రోడ్లపై అరిగోస పడుతుంటే ఇదే సమయంలో పండుగలెలా చేస్తారు? అంటూ రైతులు మండిపడుతున్నారు.పంటలు కొనడం చేతగావడంలేదు గానీ పండుగలు చేయడానికి ఉత్సాహం చూపుతారా? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటా నష్టాలు చవిచూస్తున్న రైతులు కష్టాలు కన్నీళ్లతోనే ఉత్సవాల్లో పాల్గొనలా ?అంటూ ఆయన ప్రశ్నించారు. మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కు పరిష్కారం చూపాలని కాటాలు పూర్తి అయిన బస్తాలు తరలింపు కు అవసరమైన లారీలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బోడేపుడి వీరభద్రం గుర్రం కృష్ణయ్య జట్లా ఆనందరావు చామకూరి రామారావు వంకాయలపాటి వెంకటేశ్వరరావు చావా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# యాదవులు నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి




### -యాదవుల అభివృద్ధికి కార్పొరేషన్లు ఉపయోగపడాలి
### -యాదవ్ జేఏసీ వైస్ చైర్మన్ డా.చిలకల శ్రీనివాస్ యాదవ్

**చౌటుప్పల్,మే 08, క్రైమ్ మిర్రర్ :**యాదవులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వతంత్రంగా ఆర్థికంగా ఎదిగి నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని యాదవుల జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ చిలకల శ్రీనివాస యాదవ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో సైదులు యాదవ్ నిర్వహించిన అభినందన కార్యక్రమంలో యాదవ్ జేఏసీ వైస్ చైర్మన్ డా.చిలకల శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ… యాదవ్ సమాజం ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు శాశ్వత పరిష్కారం రావాలంటే యాదవులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.యాదవ్ కార్పొరేషన్ చైర్మన్లుగా నియమితులైన రఘునాథ్ యాదవ్, గజ్జి భాస్కర్ యాదవ్ , సరితా యాదవ్, చరణ్ కౌశిక్ యాదవ్, బాషా వేణుగోపాల్ యాదవ్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పదవులు కేవలం రాజకీయ గుర్తింపుకే పరిమితం కాకుండా యాదవుల అభివృద్ధికి బలమైన వేదికలుగా మారాలని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం యాదవ్ కార్పొరేషన్లకు మరింత నిధులు కేటాయించి, గ్రామ స్థాయి వరకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

యాదవ్ సమాజంలో ఇంకా అనేక కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని, విద్యా అవకాశాలు లేక యువత ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగం కారణంగా ఎంతోమంది యువకులు సరైన మార్గం లేక వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

“యాదవుల అభివృద్ధే మా లక్ష్యం” అని చిలకల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

యాదవ్ కార్పొరేషన్ల ద్వారా యువతకు ప్రత్యేక రుణాలు, స్వయం ఉపాధి పథకాలు, విదేశీ విద్య సహాయం, కంప్యూటర్ శిక్షణ, పాడి పరిశ్రమ అభివృద్ధి, గొర్రెల పెంపకం, పాల ఉత్పత్తుల యూనిట్లు వంటి రంగాల్లో అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

“ప్రతి యాదవ్ యువకుడు ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా,నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి” అని చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

యాదవ్ కార్పొరేషన్లు నిజంగా సమాజానికి ఉపయోగపడాలంటే సరైన నిధులు, అధికారాలు, పారదర్శక విధానాలు అవసరమని తెలిపారు. ప్రభుత్వం కనీసం ?5000 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించి, యాదవ్ కార్పొరేషన్ ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు నేరుగా ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు.యాదవ్ జేఏసీ నాయకత్వం ఎప్పటికీ యాదవుల సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తుందని, సమాజం కోసం కష్టపడే ప్రతి నాయకుడికి యాదవులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వంగూరి సత్యం యాదవ్,గుండెబోయిన అంజన్న యాదవ్, ఆరుట్ల లింగస్వామి, నర్సింహ యాదవ్, సైదులు యాదవ్,రాజు యాదవ్,బిక్షపతి యాదవ్, కృష్ణ యాదవ్, మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్,నల్ల అంజయ్య యాదవ్,చెవ్వగొని వెంకటేష్ ,చెవ్వగొని రమేష్ ,వెంకటేష్ యాదవ్,లింగ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -జై కేసారం లో పశువుల పునరుత్పత్తి ఉత్పాదకత శిబిరం...
### -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
### -గ్రామ సర్పంచ్ సమ్మిరెడ్డి భారతమ్మ జనార్ధన్ రెడ్డి



**చౌటుప్పల్, మే 8, క్రైమ్ మిర్రర్ :**చౌటుప్పల్ మండలం, జైకేసారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల పునరుత్పత్తి ఉత్పాదకత శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, గ్రామ సర్పంచ్ సమ్మిరెడ్డి భారతమ్మ జనార్ధన్ రెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య లు హాజరై వారి చేతుల మీదుగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వాట్లాడుతూ…రైతులు గ్రామాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరంలో రైతులు తీసుకువచ్చిన ఆవులు, గేదెలకు పశువైద్యాధికారులు గర్భకోశ పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు.? దూడలకు నట్టల నివారణ మందులు వేయడంతో పాటు, వాటి ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పిస్తూ ‘కాఫ్ ర్యాలీ’ నిర్వహించారు.?పాడి పరిశ్రమను ప్రోత్సహించే దిశగా రైతులకు 75% సబ్సిడీ తో పశుగ్రాస విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు రైతులకు వేసవిలో పశువుల సంరక్షణ గురించి ముఖ్యమైన సూచనలను చేశారు. మిల్క్ సొసైటీ చైర్మన్ దిల్లి శేఖర్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ , పశువైద్యాధికారులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ పృథ్వీ రాజ్, వార్డు సభ్యులు బిమిడి రజిత సందీప్, ఇతర వార్డ్ సభ్యులు,పశువైద్య సిబ్బంది, జైకేసారం గ్రామానికి చెందిన పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం అందజేత

**చౌటుప్పల్,మే08, క్రైమ్ మిర్రర్:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చే పేదింటి ఆడిబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయంను అందజేశారు. చౌటుప్పల్ మండలం, దామెర గ్రామానికి చెందిన సాతిరి రమేష్ స్వరూప దంపతుల కుమార్తె వివాహానికి 2 లక్షల రూపాయల చెక్కును,కుంట్లగూడెం గ్రామానికి చెందిన బిందెల కిష్టయ్య సరూప కుమార్తె వివాహానికి 1 లక్ష రూపాయల చెక్కును శుక్రవారం వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు స్థానిక నాయకులతో కలిసి వారి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి చేతుల మీదుగా నూతన వధూవరులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్,బత్తుల విప్లవ కుమార్, బొంగు జంగయ్య గౌడ్, చెన్నగొని అంజయ్య గౌడ్, పెద్దగొని రమేష్ గౌడ్,జంగయ్య, లింగస్వామి, దామెర, కుంట్ల గూడెం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్, మే 8, క్రైమ్ మిర్రర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఎం పార్టీ ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, సిపిఎం ఇంటింటికి సర్వే, సిపిఎం “పోరుబాట” కార్యక్రమం ద్వారా సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశ కరపత్రంను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 12న చౌటుప్పల మున్సిపాలిటీ లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందు, జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో, మున్సిపాలిటీలోని, స్థానిక ప్రజా సమస్యల కార్యాచరణ రూపొందించడానికి సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమస్యనైనా పోరాటాల ద్వారానే సాధించాం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, దండ అరుణ్ కుమార్, గోపగోని లక్ష్మణ్, పర్ని ధర్మారెడ్డి, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, అంతటి అశోక్, కొండే శ్రీశైలం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.




## కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో

# మేఘా జాబ్ మేళా

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు కుంభం ఫౌండేషన్ ఛైర్పర్సన్ కుంభం కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ జాబ్ మేళా మే 8, 9,10 తేదీలలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ పాఠశాల ప్రాంగణంలో జరుగనుంది. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రముఖ ఐ ఎం ఐ బి సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 25 ప్రముఖ కంపెనీలు పాల్గొని దాదాపు 3500 ఉద్యోగ అవకాశాలను అందించనున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుప్పం, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ ప్రాంతాల్లో విజయవంతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఐ ఎం ఐ బి సంస్థ,ఇప్పుడు తెలంగాణ యువత కోసం రాష్ట్రంలో మొట్టమొదటిసారి యాదాద్రి భువనగిరిని వేదికగా ఎంచుకోవడం విశేషంగా నిలిచింది. ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్,ఐటీఐ, డిప్లొమా మరియు ఇతర అర్హతలు కలిగిన యువతకు ఈ జాబ్ మేళా ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్రైవేట్ రంగంలోని ప్రముఖ కంపెనీలు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. జాబ్ మేళా మొదటి రెండు రోజులు అయిన మే 8, 9 తేదీలలో అభ్యర్థుల స్క్రీనింగ్,సర్టిఫికెట్ల పరిశీలన మరియు టోకెన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించబడుతుంది. అనంతరం మే 10 వ తేదీన ప్రధాన ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయను న్నారు. అలాగే ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతకు ప్రత్యేకంగా గైడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూ ప్రిపరేషన్‌పై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో,ప్రముఖ కంపెనీలే జిల్లా కేంద్రానికి వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం శుభపరిణామమని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని,నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళా వేలాది మందికి ఉపాధి మార్గాన్ని చూపుతుందని తెలిపారు. గత కొద్దిరోజులుగా ఈ కార్యక్రమం విజయవంతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వాలంటీర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మే 10 వ తేదీననిర్వహించనున్న ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువత, ప్రజలు మరియు నిర్వాహకులు అందరూ సమన్వయం తో ముందుకు రావాలని కోరారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. యువత తమ భవిష్యత్తును నిర్మించుకునే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మెగా జాబ్ మేళాకు భారీ సంఖ్యలో యువత హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుంభం ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్,భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్ భువనగిరి పట్టణ, మండల,గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి వెనుక భారీ కణితి వెలుగు



**గర్భిణిలా మారిన యువతి శరీరాకృతి**

**20 సెం.మీ ఫుట్‌బాల్ సైజ్ ఓవేరియన్ సిస్ట్ గుర్తింపు**

**అరుదైన కేసుతో వైద్యులు ఆశ్చర్యం**

**ప్రాణాపాయం దాటించిన క్లిష్ట శస్త్రచికిత్స**

**రప్చర్ లేకుండా కణితి పూర్తిగా తొలగింపు**

**బెనైన్ మ్యూసినస్ సిస్టాడెనోమా గా నిర్ధారణ**

**ప్రజనన అవయవాలను కాపాడిన వైద్యులు**

**ఆలస్యమైతే ప్రాణాలకు ముప్పు**

**మహిళలకు వైద్యుల కీలక సూచనలు**

**డాక్టర్ జి. భవ్య ఆధ్వర్యంలో,
డాక్టర్ ఎస్. రఘు రామిరెడ్డి సహకారంతో శస్త్రచికిత్స**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08 :**

తీవ్రమైన కడుపునొప్పి, పొట్ట అసాధారణంగా పెరగడం వంటి సమస్యలతో బాధపడుతున్న 35 ఏళ్ల యువతికి చందానగర్‌లోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడారు. సంగారెడ్డి జిల్లా దౌతాబాద్ గ్రామానికి చెందిన టి. సంధ్య గత రెండు వారాలుగా కడుపునొప్పి, పొట్ట బరువుగా ఉండటం, క్రమంగా పొట్ట గర్భిణిలా పెరగడం వంటి లక్షణాలతో బాధపడుతోంది. మొదట గ్యాస్ సమస్యగా భావించి స్థానికంగా చికిత్స తీసుకున్నప్పటికీ నొప్పి ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకువచ్చారు. రోగిని పరీక్షించిన వైద్యులు ఆమె ఉదర భాగమంతా ఆక్రమించిన భారీ కణితిని గుర్తించారు. అల్ట్రాసౌండ్, సీ.ఈ.సీ.టి స్కానింగ్‌లలో కుడి అండాశయం నుంచి సుమారు 20 సెంటీమీటర్ల పరిమాణంలో ఫుట్‌బాల్ సైజ్ ఓవేరియన్ సిస్ట్ ఉన్నట్లు తేలింది. వైద్యుల ప్రకారం ఇలాంటి కణితులు అరుదుగా కనిపిస్తాయి. చికిత్స ఆలస్యం అయితే కణితి పగిలిపోవడం, అంతర్గత రక్తస్రావం, శ్వాసలో ఇబ్బందులు వంటి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. కొన్నిసార్లు ఇవి క్యాన్సర్‌కు దారితీయవచ్చని హెచ్చరించారు. ట్యూమర్ మార్కర్ పరీక్షలు సాధారణంగా ఉండటంతో కణితి బెనైన్‌గా భావించిన వైద్యులు ప్రత్యేక బృందంతో ఓపెన్ సర్జరీ నిర్వహించారు. డాక్టర్ జి. భవ్య ఆధ్వర్యంలో, డాక్టర్ ఎస్. రఘు రామిరెడ్డి సహకారంతో శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి కణితిని ఎలాంటి రప్చర్ లేకుండా పూర్తిగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం బయాప్సీలో అది బెనైన్ మ్యూసినస్ సిస్టాడెనోమా అని నిర్ధారణ అయింది. అదేవిధంగా మరో చిన్న సిస్ట్‌ను కూడా తొలగించి గర్భాశయం మరియు ప్రజనన అవయవాలను కాపాడగలిగారు. ప్రస్తుతం యువతి ఆరోగ్యంగా కోలుకుంటోంది.

మహిళలు కడుపునొప్పి, పొట్ట ఉబ్బరం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు.

# శీతలా పరమేశ్వరి కట్ట మైసమ్మ ఆంజనేయ స్వామి దేవాలయాల పున:ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీ మదిరే మల్లేపల్లిలో నిర్వహించిన శ్రీ శీతలా పరమేశ్వరి (బొడ్రాయి), కట్టమైసమ్మ, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించి దేవతామూర్తుల పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు ఘన స్వాగతంపలికారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. వలిగొండ మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్‌చే ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్,మే 08, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డుకు చెందిన పోతగాని శివ సోదరి మనిషా వివాహం సందర్భంగా వారి కుటుంబానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో  కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఒక లక్ష రూపాయల చెక్కును శుక్రవారం లక్కారం గ్రామ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్,కో ఆప్షన్ నెంబర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్ ల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.

## జన గణన దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియ

### -స్థానిక సంస్థల అదనపు  కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి జిల్లా,మే 8, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలో జనగణన - 2027  స్వీయ గణనకు సంబంధించి అవగాహన ర్యాలీని అదనపు కలెక్టర్ భాస్కరరావు శుక్రవారం  జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి కుటుంబం సరైన సమాచారం అందించి జనగణన మరియు స్వీయ గణన కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డీవో కృష్ణారెడ్డి , సీపీఓ కార్యాలయ సిబ్బంది, సెన్సస్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి



**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామం శుక్రవారం రోజు గ్రామ పంచాయతీ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసినారు. వేసవికాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, ఉపసర్పంచ్ ఏషాబోయిన వెంకటేష్,ఆశబోయిన రవి, స్వామి,వార్డు మెంబెర్స్ పంది మహేష్,కొమ్ము స్వామి,మాధవి మార్కొండియా,గ్రామ యువకులు,గ్రామ పెద్దలు,గ్రామ పంచాయతి సిబ్బంది,కారోబార్ స్వామి పాలుగోన్నారు.

# స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి



**చౌటుప్పల్, మే 8, క్రైమ్ మిర్రర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఎం పార్టీ ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, సిపిఎం ఇంటింటికి సర్వే, సిపిఎం  "పోరుబాట" కార్యక్రమం ద్వారా సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశ కరపత్రంను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 12న చౌటుప్పల మున్సిపాలిటీ లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందు, జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో, మున్సిపాలిటీలోని, స్థానిక ప్రజా సమస్యల కార్యాచరణ రూపొందించడానికి సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమస్యనైనా పోరాటాల ద్వారానే సాధించాం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, దండ అరుణ్ కుమార్, గోపగోని లక్ష్మణ్, పర్ని ధర్మారెడ్డి, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, అంతటి అశోక్, కొండే శ్రీశైలం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

# కిషన్‌బాగ్‌లో చెత్త కుప్పలు... ప్రజల ఆరోగ్యంపై ముప్పు

## వాయిస్ ఆఫ్ ది పీపుల్' ఆందోళన – జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు





**గండిపేట్  ( క్రైమ్ మిర్రర్ )** కిషన్‌బాగ్ పార్క్ సమీపంలోని అసద్ బాబా నగర్ ప్రాంతం చెత్త కుప్పలతో నిండిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులపై భారీగా చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి, పారిశుధ్య సమస్యలు రోజురోజుకు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ పరిస్థితులపై స్థానిక ప్రజా సంఘం 'వాయిస్ ఆఫ్ ది పీపుల్' ఘాటుగా స్పందించింది. ప్రాంతంలో పెద్ద చెత్త బిన్‌లు లేకపోవడంతో గృహ వ్యర్థాలు, బల్క్ గార్బేజ్ మొత్తం రోడ్లపైనే పడేయబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్క ప్రాంతాలతో పోలిస్తే అసద్ బాబా నగర్‌లో సరైన పారిశుధ్య వసతులు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు.ఈ సమస్యను ప్రజల దృష్టికి తీసుకురావడానికి 'వాయిస్ ఆఫ్ ది పీపుల్' డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించడంతో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులకు అధికారిక ఫిర్యాదులు సమర్పించింది. ఫిర్యాదులపై స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు సమస్యను గుర్తించి బహదూర్‌పురా డిప్యూటీ కమిషనర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఇప్పటికీ రోడ్లపై చెత్త తొలగింపు పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుప్పల కారణంగా దోమలు, ఈగలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని వారు పేర్కొన్నారు.ప్రాంతంలో వెంటనే చెత్త తొలగించి, శాశ్వత పరిష్కారంగా పెద్ద సామర్థ్యం కలిగిన చెత్త బిన్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి అసద్ బాబా నగర్ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు



# విత్తన దుకాణాలలో తనిఖీ నిర్వహించిన అంతర్గత విత్తన టాస్క్‌ఫోర్స్

### ఆలేరు వ్యవసాయ(టెక్నికల్) అధికారి ఎస్ సుజాత

**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున మండలంలో జిల్లా అంతర్గత విత్తన టాస్క్‌ఫోర్స్ టీమ్ ఆలేరు వ్యవసాయ అధికారి (టెక్నికల్) ఎస్ సుజాత మరియు ఆత్మకూరు(ఎం)ఠానా పోలీసు కానిస్టేబుల్ ఆర్ శ్రీను మండల కేంద్రంతో పాటుగా లింగరాజు పల్లి గ్రామాలలో  వానాకాలం సీజన్ గాను విత్తన దుకాణాలలో తనిఖీ నిర్వహించి వరి,పత్తి, కంది,పేసర విత్తనాలు  స్టాక్ మరియు బిల్ బుకులను  తనిఖీ చేయడం జరిగింది. అదే విదంగా హెచ్టీ లేదా లూస్ పత్తి విత్తనాలు అమ్మినచో వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది. పూర్తి స్థాయిలో విత్తన విక్రయ బిళ్లలను విత్తన డీలర్లు అందజేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.రైతు సోదరులు లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి పంట కాలం పూర్తి అయ్యేవరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అని రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.కార్యక్రమంలో విత్తన డీలర్లు,బాలకృష్ణ, నరేష్,రామకృష్ణ మరియు శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన గడవంశీయ కలం



**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** దొమ్మర కులాన్ని గడవంశీయగా పేరు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పొన్నం ప్రభాకర్ కి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి గడవంశీయ కులస్తులు శుక్రవారం రోజు పాలాభిషేకం చేయడం జరిగింది. కుల సభ్యులు కంసాని మహేష్, భాస్కర్, రాములు మానెమ్మ, కంసాని సుజాత,కృష్ణ ,వెంకటేష్ ,జయంతి, చంద్రమౌళి, నరసింహారావు,సుధాకర్,శంకర్, చందు, సుశీల, భారతమ్మ, అరుణ, నాగమణి, నీలమ్మ,పార్వతి పాల్గోవడం జరిగింది.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం మండలం మరియు తుర్కపల్లి మండలం పరిధిలో శుక్రవారం రోజు జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వం విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల పెళ్లిళ్లకు బీర్ల ఫౌండేషన్ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. “ఆడపిల్ల పెళ్లి ప్రతి కుటుంబానికి ఒక పెద్ద బాధ్యత. అలాంటి సమయంలో వారికి తోడుగా నిలిచి ఆర్థిక సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ప్రజల సంతోషంలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉంది” అని తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్



**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ శుక్రవారం రోజు హైదరాబాద్ గండి మైసమ్మలో చిన్ననాటి స్నేహితురాలు శీలం సుజాత - వెంకటరెడ్డిల నూతన గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మరియు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మే 10న జరగబోయే ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### దేశం కోసం మోదీ మోదీ కోసం మనం



**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం శుక్రవారం రోజున బిజెపి మోత్కూరు మండల పార్టీ ఆధ్వర్యంలో పాలడుగు గ్రామంలో గుదే మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ వికసిత భారత నిర్మాణానికి కంకణబద్ధులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మే10న తెలంగాణకు విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా రూ.7823 కోట్ల విలువ గల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, మరికొన్నింటిని జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, రూ.3175 కోట్ల విలువ గల గుడెబెల్లేరు నుంచి మహబూబ్ నగర్ వరకు జాతీయ రహదారి కాజీపేట,పెద్దపల్లి బైపాస్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన రూ.1243 కోట్లతో కాజీపేట - విజయవాడ మూడో లైన్ రైలు మార్గం, పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్క్ నిర్మాణ పనుల ప్రారంభం వంటివి ఉన్నాయి. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో బిజెపి-తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కావున అధిక సంఖ్యలో సభకు పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు, పనకబండ ఉపసర్పంచ్ రాదారపు మల్లేశం, గుంటి సతీష్, నాయకులు సింగిరెడ్డి పురుషోత్తం రెడ్డి, భూత్ అధ్యక్షులు ముక్కామల గణేష్, నాయనీ ఉపేందర్ ,తదితరు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కురుమ సంఘం



**ఆత్మకూరు(ఎం),మే 08/క్రైమ్ మిర్రర్ 08:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం శుక్రవారం రోజు మండల కురుమ సంఘము ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కురుమలను గుర్తించి కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి,వారి మంత్రి వర్గానికి మరియు కురుమల ముద్దుబిడ్డ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్యకి కురుమ సంఘము తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం చెయ్యడం జరిగింది. వెనుకబడిన కురుమలకు కార్పొరేషన్లో అధిక నిధులు కేటాయించి కురుమలను అన్ని రంగాలలో ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘము అధ్యక్షులు కోరే లక్ష్మణ్, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి మజ్జిగ అశోక్, ఉపాధ్యక్షుడు కోరే బీరప్ప,మాజీ అధ్యక్షులు కోరే బీరయ్య, కోరే కనకయ్య,మాజీ ఉపాధ్యక్షులు మజ్జిగ నర్సయ్య,జెట్ట సత్యనారాయణ, కానుగంటి శ్రీశైలం,కోరే సత్తయ్య,జెట్ట సురేందర్,కోరే మల్లేశం,జెట్ట శ్రీశైలం,మజ్జిగ రవీందర్,మజ్జిగ ఎలేందర్,మల్ల క్రాంతి,పలువురు కురుమ సంఘము నాయకులు పాల్గొనడం జరిగింది.

# జనాభా గణనకు సంబంధించి సన్నాహక సమావేశం





**ఆత్మకూరు(ఎం)మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జనాభాగణనకు సంబంధించిన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సన్నాహక సమావేశం లో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు మరియు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు. మునిసిపల్ కమిషనర్ మరియు చార్జ్ ఆఫీసర్ కే శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ కి సంబంధించి హౌస్ లిస్టింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా మా వార్డు ఆఫీసర్లు సహకరిస్తారని, హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ సెన్సెస్ విషయంలో ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ జనాభా గణన ఎంతో ప్రాముఖ్యమైందని, ఎన్యుమరేటర్లు ఒక్క ఇంటిని కూడా వదలకుండా లిస్టింగ్ చేయాలని కోరారు. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మమ్మల్ని సంప్రదించాలని ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లను కోరారు.మాస్టర్ ట్రైనర్లు దూదల వెంకటేష్, తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు మాత్రమే సెల్ఫ్ ఎన్యూమరేషన్‌కి అవకాశం ఉందని, సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా ఖచ్చితంగా సమాచారం సేకరించబడుతుందని అందువల్ల ప్రజలందరూ సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునేలా వార్డు ఆఫీసర్లు తమ తమ వార్డులలో అవగాహన కల్పించాలని కోరారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా

# మత్స్యకారులకు అవగాహన సదస్సు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో రైతు వారోత్సవంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సదస్సు లో చెరువులలో కలుపు మొక్కల నివారణ, చేపలకు వచ్చే వివిధ రకాల వ్యాధుల నియంత్రణ, అధిక మత్స్య ఉత్పత్తి సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మత్స్యకారులకు వివరించారు.




మత్స్యకారులకు అందిస్తున్న ప్రమాద భీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ముత్తప్ప మాట్లాడుతూ చేపలకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ పద్ధతులపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. వెంకయ్య, జిల్లా మత్స్యకారుల సంఘం పర్సన్ ఇన్ చార్జ్ గున్నాల నర్సింగ్ రావు, జిల్లా మత్స్య డైరెక్టర్లు వెంకటేశం బొంతపల్లి, చాపల హనుమంతు సదాశివపేట్, బెస్త లాలప్ప నాగన్‌పల్లి, నాగరాజు జోగిపేట్, మత్స్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా, వేగవంతంగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని, ఆలస్యం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు అవసరానికి అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చూడాలని తెలిపారు.రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు నిరీక్షణ లేకుండా త్వరితగతిన ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని,




మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ టి.ఎల్. సంగీత, జిల్లా పౌర సరఫరాల అధికారి, సివిల్ సప్లై డీఎం, డి సి ఓ, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి

### 2025 ఓటరు జాబితాతో అనుసంధానం తప్పనిసరిగా పూర్తి చేయించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమం పురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో 2002 ఓటరు జాబితాలో నమోదైన ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను 2025 ఓటరు జాబితాతో అనుసంధానం చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఓటరు జాబితాల ప్యూరిఫికేషన్, పారదర్శకత, ఖచ్చితత్వం కోసం ఈ ప్రక్రియ అత్యంత ముఖ్యమని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రతి ఓటరు తమ కుటుంబ సభ్యుల ఓటర్ ఐడి వివరాలతో సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న



బూత్ లెవల్ ఆఫీసర్ ను సంప్రదించి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయించుకోవాలని కోరారు. ప్రస్తుతం 2002 ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల వివరాలను 2025 ఓటరు జాబితాలో ఉన్న వివరాలతో సరిపోల్చి ధృవీకరించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇంటిలో ఉన్న ఓటర్లందరి ఓటర్ కార్డు వివరాలను ఒకేసారి బి ఎల్ ఓకు అందజేస్తే మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బి ఎల్ ఓలు ఇంటింటి సందర్శనలు నిర్వహిస్తూ ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత ఎన్నికల నమోదు అధికారులను లేదా బి ఎల్ ఓ లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.







## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం రోజు హైదరాబాదులో ఆలేరు నియోజకవర్గం వాస్తవ్యులు రేణిగుంట గ్రామ గిరిజా దక్షయాని - సాయికుమార్,వర్ధూరు గ్రామం వెంకటాచారి కుమారుని వివాహము మరియు ఐశ్వర్య -నవీన్ ల వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్ సుంకరి మంజుల




**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లె పహాడ్ గ్రామం శుక్రవారం రోజున గ్రామంలో చలివేంద్రాన్నీ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత వార్డు సభ్యులు గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతి సిబ్బంది, కారోబార్ పాలుగోన్నారు.

## మెగా జాబ్ మేళా విజయవంతం



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన మెగా జాబ్ మేళాను శుక్రవారం సంగారెడ్డి జిల్లా తార డిగ్రీ కళాశాలలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అఖిలేష్ రెడ్డి తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ రంగ సంస్థలతో అనుసంధానం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ జాబ్ మేళాకు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాల నుంచి సుమారు 1500 మంది యువతీ యువకులు హాజరయ్యారని తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఐటీ, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ సెక్టార్ తదితర రంగాలకు చెందిన సుమారు 60 ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధిత కంపెనీలు యువజన మరియు క్రీడల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్లు తెలిపారు.

# నిరుద్యోగుల పాలిట ఆశాదీపం కుంభం ఫౌండేషన్

## జాబ్ మేలకు భారీ స్పందన కుంభం కీర్తిరెడ్డి కృషి అభినందనీయం

**ఆత్మకూరు(ఎం),మే08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజు కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ సహకారంతో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డిని పోత్నక్ ప్రమోద్ కుమార్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరి నియోజవర్గంలో ఉన్న విద్యార్థులు యువకులు నిరుద్యోగులు కోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని శుక్రవారం రోజు ఈ జాబ్ మేళాలో సుమారు 2000 మంది యువతీ యువకులు పాల్గొని వాళ్లకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకొని సుమారు 20 కంపెనీలతో ఈ నెల 10వ తేదీన నిర్వహించే ఇంటర్వ్యూలలో విద్యార్థుల యువకులు నిరుద్యోగుల కమ్యూనికేషన్ స్కిల్స్ ద్వారా మరియు వాళ్ళ విద్యా అర్హతల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంతో మంది నిరుపేద



కుటుంబాలకు సంబంధించిన విద్యార్థుల కోసం యువకుల కోసం నిరుద్యోగుల కోసం ఈ జాబ్ మేళా ఎంతో సువర్ణ అవకాశంగా ఉపయోగపడుతుందని అన్నారు. న్యూ డైమెన్షన్స్ హై స్కూల్లో భారీ ఎత్తున నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడం కోసం వాళ్ళ స్కిల్స్ ను పలు




కంపెనీల ముందట విద్యార్హత సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం భారీ ఎత్తున ఏర్పాట్లను చేయడం జాబ్ మేళా కోసం వచ్చిన నిరుద్యోగులు యువకులు విద్యార్థుల తల్లిదండ్రులకు భోజనాలు మంచినీటి వసతి అనేక మౌలిక వసతులు కల్పించడం జరిగింది. ఇంత పెద్ద ఎండాకాలం ఉన్నప్పటికీ కూడా నిరుద్యోగ యువకులు విద్యార్థులు ఎంత పెద్ద ఎత్తున భారీగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం నిరుద్యోగ సమస్య తీవ్రత తెలుస్తుందని ప్రభుత్వాలు అన్ని రకాల ఉద్యోగాలు కల్పించలేదు కల్పించడం సాధ్యం కాదు కాబట్టి నిరుద్యోగ పాలిట కుంభం పౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కౌన్సిలర్ లయిక్ అహ్మద్ మదర్ పాషా బబ్లు పడిగేల ప్రదీప్ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాటూరు బాలేశ్వర్ పిట్టల బాలరాజ్ వస్తువుల స్థాయి పుట్ట శివ సందీప్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలెంల దుర్గయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

**ఆత్మకూరు(ఎం),మే 08/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ విద్యుత్ ఎస్ సి , ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 భువనగిరి డివిజన్ అధ్యక్షులు బాలెంల దుర్గయ్య నూతన గృహప్రవేశానికి మరియు దుర్గయ్య కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో ఎస్ సి , ఎస్ టి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం ఆర్ రవీందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కరంటోతు నరసింహ నాయక్ ,సెక్రెటరీ బోట్ల రాజేశ్వర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు వైస్ ప్రెసిడెంట్ వంగాల మల్లేశం,ఆడెపు శ్రీకాంత్, అసిస్టెంట్ సెక్రటరీ నల్ల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్దేశ్వర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రమేష్ కుమార్,జయరాజ్,ట్రెజరర్ మంచాల లింగయ్య ,బోనగిరి డివిజన్ సెక్రెటరీ కందుకూరి యాదయ్య,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్ , వైస్ ప్రెసిడెంట్ పొడిశెట్టి మహేష్, దాసరి గోవర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డుల శివ,అసిస్టెంట్ సెక్రటరీ వీసం శ్రీనివాస్,ట్రెజరర్ భూపతి మల్లేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ భరత్,గద్ద నరసింహ , సీనియర్ నాయకులు సగ్గు బాబురావు,ఉమెన్ రిప్రజెంటేటివ్స్ దొంత భాగ్యలక్ష్మి, పెంబర్తి రేణుక,ఎస్ సి,ఎస్ టి అసోసియేషన్ మెంబర్స్ బాకీ శ్రీనివాస్ , రవితేజ , మత్స్యగిరి , మల్లేశం , దాసరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు .

# జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రోగ్రాం కార్యక్రమం

## హాజరైన కొత్తపేట్ మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్

**ఎల్బీనగర్ మే 8 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి**

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రోగ్రామ్ కార్యక్రమం కొత్తపేట డివిజన్‌లోని కమర్షియల్ ట్యాక్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్ కుమార్, జిహెచ్ఎంసి అధికారులు మాట్లాడుతూ..

ప్రజల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి సక్రమంగా చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో ప్రతి కుటుంబం బాధ్యతగా పాల్గొని తమ కుటుంబ



సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి, నివాసం తదితర సమాచారాన్ని సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం భవిష్యత్తులో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల విస్తరణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అధికారులు ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం గురించి అవగాహన కల్పించి, మొబైల్ లేదా ఆన్‌లైన్ ద్వారా ఎలా నమోదు చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి.ఈ చందన, సానిటరీ సూపర్వైజర్ బుచ్చయ్య, ఏ.ఈ షరీఫ్, నాక్ ఇంజనీరింగ్ చాందిని, సానిటరీ జవాన్ వినోద్, సూపర్వైజర్ ప్రేమ్ మరియు కమర్షియల్ టాక్స్ కాలనీ అధ్యక్షులు అంజయ్య, నర్సింగ్ రావు, విశ్వేశ్వరయ్య, అసోసియేషన్ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, మే 08(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అభివృద్ధి రథసారథి, భారత ప్రధాని నరేంద్ర మోదీ మే 10న హైదరాబాద్ విచ్చేస్తున్న సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, తెలంగాణ ఆకాంక్షలను నెరవేరు స్తూ రూ.



7,823 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేసేందుకు వస్తున్న ప్రధానికి ఘన స్వాగతం పలకాలని కోరారు.తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా కాజీపేట–విజయవాడ మూడవ రైల్వే లైన్, మహబూబ్‌నగర్ ప్రాంతం లో రూ. 3,175 కోట్ల నేషనల్ హైవే పనులు, మల్లాపూర్‌లో పెట్రోలి యం టెర్మినల్ వంటి ప్రగతి కానుకలను మోదీ మోసుకొస్తు న్నారని ఆయన పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించిందని, సుమారు 3.40 కోట్ల మందికి ఉచిత బియ్యం అందిస్తూ పేదవాడి ఆకలి తీరుస్తున్న ఆపద్బాంధవుడు మోదీ అని కొనియాడారు.మే 10న మ. 3 గంటలకు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ సభకు యువత,మేధావులు, ప్రజలు వేల సంఖ్యలో తరలిరావాలని, దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని మోదీ గర్జనను విజయవంతం చేయాలని రాజు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం పార్టీ సభ కాదని, తెలంగాణ అభివృద్ధి సభ అని ఆయన స్పష్టం చేశారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జోగిపేట మార్కెట్ యార్డుతో పాటు చౌటుకూరు మండలం కొర్పోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హమాలీలు, లారీలు, టార్పాలిన్ కవర్లు, గోనె సంచుల లభ్యత, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, రైతుల ఖాతాల్లో జమ చేసిన చెల్లింపుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, అవసరమైన మేరకు హమాలీలు, లారీలు సమకూర్చాలని ఆదేశించారు.అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 233 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం అంబదాస్, డీఆర్‌డీవో పీడీ జ్యోతి, డీసీఓ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీ ప్రసాద్, తహసీల్దారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.